పరిశుభ్రత మీద అతనుకున్న ఏకాగ్రత భరించేదెవరు?

మిస్టర్ క్లీన్

నిర్భాగ్యునకు నిద్ర... అభాగ్యునకు మెండు అని ఎవరన్నారోగాని అతన్ని చూ విశ్వపతికి శుభ్రత మెండు అని చెప్పేవారు. అతనికేగనుక శక్తుంటే ఎండిన పట్టుకుని మచ్చలను... బ్లాక్‌బోర్డుపై పండిచినట్టు తుడిచి పారేసేవాడు చెప్పుకుంటారు.

ఆ అలవాటు అతనికే పరిమితమై బావుణ్ణు! ఆ ఇంటి పనిమనిషికి సవాలక్ష కండి పక్కింట్లో పాచిపని చేసి రాగానే...

''ఎన్ని సూక్ష్మక్రిములు అంటుకున్నాయ ఏమో! స్నానంచేసి అలాగే చీపురును ఫినాయ రఘూడించి లోపలికి రావమ్మా'' హుకుం చేసేవాడు.

''అయ్‌బాబోయ్! ఇదేం గోలండీ బా ఏదో మినిట్టర్‌కాడ పనిచేస్తుండనిగానీండి లే చీపురుతో నాలుగు రఘూడిద్దునా!'' క గొణుక్కునేది. ఇక పాలవాడి పాట్లు పరమా ఎరుక!

''ఏనోయ్ మల్లేష్! బర్రెను ఇంటికి తెచ్చి పిండుతావ్ సరే! నీటెనెస్ ఏది? అసలు ప్రక్క నిలబడితే ఇద్దరి రంగులూ, శరీరాలు కల్సిపోయ ఎవ్వరెవ్వరో తెలియక తికమక పడ్తున్నాన రేపట్నుంచి శుభ్రంగా... ఒళ్లు తెల్లబడేవ రుద్దుకుని, గేదెకి నాలుగు చెంబులు పోసి కడి ఇద్దరూ స్నానంచేసిగాని గడపలో అడుగుపెట్టక ఆర్డినెన్స్ లెవల్లో జారీచేసేవాడు. పాలవా బూతులు లంకించుకునేవాడు.

''గిస్మంటి నా కొడుకుని జిందగీలో చూ ఏందో దఫ్‌తర్ల లోన్ ఇప్పిస్తున్నాడుగాని... లేకు అన్నా! ఎత్తి మూసి నదిలో దొబ్బేటోడ్ని తిట్టుకుంటూ పోయేవాడు.

అదీగాక... విశ్వపతి మినిష్టర్ ంటిపెట్టుకునుండే సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్! ంత్రిగారి దర్జాలు... దర్పాలు... ఆటోమేటిగ్గా యాచితంగా విశ్వపతికి లభించసాగాయ్! కాలుపెడితే కార్పెట్లు... దిగితే కార్పెట్లు... ఇవేగాక పూలదండలు... బొకేలు... షామియానాలు ఒకటేమిటి... సమస్తమూ నీట్‌గా జరిగిపోతుండేసరికి... అతని అలవాటుకి

పట్టపగ్గాల్లేకుండా పోయింది. ఇంతవరకూ ఇంటికి, వంటికి మటుకే పరిమితమైన శుద్ధి జ్ఞానేంద్రియాలకు కూడా సోకింది. ప్రొద్దున నిద్రలేచి కళ్లు తెరవగానే... కంటికి అందమైన వాతావరణం కనబడాలి... మంచుబిందువులతో విచ్చుకునే పుష్పగుచ్ఛాలు... నీళ్లతో స్నానించి తళతళలాడే ఆకులు... సిన్మా సెట్టింగులా అలా ముస్తాబై వుండాలి. ఏవైనా తేడాలొస్తే... తోటమాలి మటాష్!! కనీసం తనని ఉద్యోగంలోంచి తీసేసేరోజుకోసం కలలుకంటూ ఎదురుచూస్తున్నాడాయన! విశ్వపతి... అంత త్వరగా పనివాళ్లను తీసేయడు... అలాగే బ్రతకనీయడుకూడా!

ఇక శ్రవణేంద్రియం సంగతికొస్తే నిద్రలేపడ్డానికి అలారం పెట్టకూడదు! హరిప్రసాద్ చౌరాసియా వేణుగానం ముందు చెవులకు సోకుతుంటే అలా కళ్లు మూసుకుని ఆస్వాదించాలి! తర్వాత రవిశంకర్ సితారతో కాలకృత్యాలు ముగుస్తాయి! గొడవ ఎక్కడంటే భీమ్‌సేన్ జోషి గానం మొదలుపెట్టి... మంచి రసపట్టుకలో ఆరోహణాస్వరంలో శిఖరాలెక్కే టైముకి ''పాల్... పాల్లెయ్'' పాలవాడి గాండ్రింపు... దాంతో విశ్వపతికి మూడాఫ్!!

''సార్!! జర పాల్ తీసుకో! అంటూ బర్రెవైపు తిరిగి ఎహె! నీయవ్వ సీదా నిలబడ్నీరాదు. నీ ఎంకమ్మ'' అంటూ అదిలింపులు!!

ఇలాంటి భాషంటే విశ్వపతికి వళ్లు మంట! మాండలీకమేదైనా భాష ఒక సింబాలిక్ కమ్యూనికేషన్ అంటాడు! చక్కగా ఒద్దికగా, పొందిగ్గా భాషను ఏర్చి కూర్చి మాటలుగా కూర్చాలంటాడు. ఇలా పాలవాడికి ఓ గంటన్నర క్లాసు! బర్రెతోపాటు అలా వీధిలో అటెన్షన్‌లో నుంచుని ఉపన్యాసం పూర్తయ్యేవరకు కదలలేకపోయేవారు. దాంతో చుట్టుప్రక్కల ఇళ్లవాళ్లకు పాలు బంద్! [illegible] చేద్దామంటే... మంత్రిగారి [illegible]

పనిమనిషి చీపురుతో రంగప్రవేశం [illegible] టేప్‌రికార్డర్‌లో చిట్టిబాబు [illegible] శివకుమార్ సంతూరో వస్తుంటుం[illegible] శబ్దాలు ఆ సౌండ్‌కి అనుగుణంగా [illegible] చీపురు చర్‌మని శబ్దం చేయడం [illegible] గుర్‌మనడం పనిమనిషి [illegible] చుట్టుపక్కలవాళ్లకు రోజూ గొప్ప [illegible]

రోజులన్నీ ఒక్కలాగే సాగిపోతే కాలమే [illegible] ఓడలు బండ్లు... బండ్లు ఓడలు అవ్వడం థియరీ! పాత మంత్రికి ఉద్వాసన! కొత్త [illegible] పదవీస్వీకారం చేయడంలో... అసలైన [illegible] మొదలయ్యాయి! మంత్రికి కాదు... కొత్త [illegible] సెక్యూరిటీ ఛార్జ్ తీసుకున్న విశ్వపతికి!! కొత్త మంత్రిగారి గురించి చెప్పుకోవాలి! పేరు గెంజెన్న! చిన్నప్పట్నుంచి గంజి పెరగడంవల్ల ఆ పేరు స్థిరపడ్డట్టు బహిరంగ[illegible] చెప్పుకుంటాడు! అతను ఏ పార్టీలకు, విం[illegible] వెళ్లినా బిర్యానీలు, పలావులు వుండకూ[illegible] కార్పెట్లు, షామియానాలు, భారీ హం[illegible] నచ్చవు. ఇక అతని భాషను ఫలానా లాంగ్వే[illegible] ఎవ్వరూ కనిపెట్టలేకపోయారు. ఉర్దూకి [illegible] కలగలిపితే వచ్చే శబ్దానికి ఆంధ్రా తెలం[illegible] యాసను జోడించి... రాయలసీమ భాషలో టచప్ ఇస్తే ఏక్‌దమ్‌న పుట్టిన అరుదైన భాష విశ్వపతి ఆ భాష వినలేక... వూర్కోలేక పోయేవాడు.

★ ★ ★

రాజు వెడలె రభసకు... లెవెల్లో మంత్రిగారి పర్యటన మొదలైంది. అతనికి[illegible] మురికివాడల దగ్గర టపీమని ఆగిపోయేవాడు అతని ప్రోగ్రాంలో ఫిక్స్ చేయకపోయినా... [illegible]

నిర్ణయాలు తీసుకోవడంతో విశ్వపతికి కాళ్లూ చేతులు ఆడేవి కావు. కారణం... దిగీ దిగడంతోనే పంచె ఎగగట్టి... స్వయంగా ఊడ్చి శుభ్రం చేయడం... చెత్త ఎత్తి పారబోయడం అమితోత్సాహంతో చేసేవాడు. ఆరోజుకూడా... అలాగే ఒక మురికివాడ దగ్గర కారు సడన్ బ్రేక్ పడింది. మంత్రిగారు చిరునవ్వుతో దిగి... పాదయాత్ర మొదలుపెట్టారు. విశ్వపతి కారుదిగి... మురికివాడలో అలా నడుస్తుంటే బ్రతికుండగానే వైతరిణి దాటుతున్నంత కంపరంగా వుంది!! దభారంగా చెత్తకుప్ప... చెల్లాచెదురుగా పడి వుండేసరికి మంత్రిగారు అటువైపు నడిచారు.

''అయిపోయింది... ఇప్పుడు బ్రహ్మాండంగా ఊడ్చడం మొదలెడ్డాడు! తర్వాత చెత్త ఎత్తడం... పారబోయడం ఖర్మం!!'' గొణుక్కోసాగాడు విశ్వపతి... అతని స్టయిల్‌ని ఒక్క చూపు చూశాడు... ఆ చూపుకర్థం మూడు మెమోలు, ఆరు షోకాజ్ నోటీసులని ఆఫీసులో చెప్పుకుంటారు. అంతే విశ్వపతి ఫైలు ప్రక్కన పడేసి గబగబా చీపురందుకున్నాడు! జీవితంలో అదే మొదటిసారి కాబోలు... ఎటు పట్టుకోవాలో తెలియక ఉల్టా పట్టుకునేసరికి... దానికున్న మురికంతా ముచ్చటగా చేతులకంటింది! గుంపులో ఎవరో కిసుక్కున నవ్వారు!

మరో రోజు డ్రైనేజిలోంచి తీసిన మురికి కుప్ప పైకి మంత్రిగారి దృష్టి పడింది. మంత్రిగారు విశ్వపతివైపు చూసేసరికి విశ్వపతి పారకోసం దిక్కులు చూడసాగాడు. ఈ హడావుడిలో కాలు స్లిప్ అయి పెంటకుప్పపైకి వెళ్లింది.

ఆ తర్వాత... అక్కడి అద్భుత దృశ్యం... నగర పౌరులను... మంత్రిగారిని వూహించని వినోదంలో ముంచి తేల్చింది! ఎక్కడో లౌడ్ స్పీకర్‌లో ఓ పాట తేలుతూ వినిపిస్తోంది. ''లాహిరి నడిసంద్రంలోన లంగరుతో పనిలేదోయ్!'' సరిగ్గా అలాగే విశ్వపతి జారిన కాలు జెట్ స్పీడులో శరీరంతో సహా రయ్యిమని పోవడం ప్రారంభించేసరికి... మురికి కుప్పలు రెండుగా చీలిపోయి... చెరోవైపున కుప్ప పోసినట్టు పడడం కనువూసి తెరిచేలోగా జరిగిపోయింది! నడుమునుంచి కాళ్లవరకు కుళ్లు కంపులో మిగిలిపోయిన విశ్వపతిని చూడడానికి జనం గుంపుకూడారు. ఎవరో ఒకావిడ అటు తిరిగి భళ్లున వాంతి చేసుకుంది! విశ్వపతికి చలికాలంలో నెత్తిన కొత్త కుండ నీరు గుమ్మరించినట్టు వణికిపోయాడు.

ఒకరోజా... రెండ్రోజులా... రోజూ ఇలాంటి అనుభవాలే ఎదురవుతుంటే విశ్వపతికి అమాంతం వైరాగ్యం ముంచుకొచ్చింది! జ్ఞాననేత్రం మెల్లగా తెరుచుకుంటోంది.

★ ★ ★

ఇప్పుడు...

విశ్వపతి... టేప్ రికార్డర్‌లో సంగీతం వినడం మానేశాడు.

పాలవాడి కేకలు... భీమ్‌సేన్ జోషి ఆరోహణాగానంలా...

పనిమనిషి చీపురు శబ్దాలు సంతూర్‌లా!

మధురంగా... మనోహరంగా తన్మయత్వం కలిగిస్తున్నాయతనికి!!